## చంద్రబాబు విడుదలపై హర్షం.. ఎమ్మెల్యే వివేకానంద్ గెలవాలని ఆకాంక్ష



జగద్గిరిగుట్ట వెంకటేశ్వర ఆలయం సందర్శనలో బీఆర్ఎస్ నేతలు

జగద్గిరిగుట్ట, నవంబర్2: జైలునుంచి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విడుదల సంతోషకరమని బీఆర్ఎస్ నేతలు అన్నారు. జగద్గిరిగుట్ట వెంకటేశ్వర ఆలయంలో గురువారం బసవప్ప ఆధ్వర్యంలో నేతలు ప్రత్యేక పూజలు చేశారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా వివేకానంద్ మూడోసారి ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. చంద్రబాబును అభిమానించేవారు కూడా వివేకానంద్‌కు మద్దతు పలకాలని కోరారు. జగద్గిరిగుట్ట వేంకటేశ్వరాలయాన్ని టెంపుల్‌సిటీగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం శుభపరిణామమన్నారు. దేవాదాయశాఖ పరిధిలోని ఆలయానికి మరింత ప్రాచుర్యం వస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్‌నేతలు కృష్ణగౌడ్, సయ్యద్‌రషీద్, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటి వరకు రూ.36.40 లక్షల సొత్తు సీజ్

మాదాపూర్, నవంబర్ 2: ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి శేరిలింగంపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలో పలు కేసులు నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు శేరిలింగంపల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మణ్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. శేరిలింగంపల్లి పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో అక్టోబర్ 9వ తేదీ నుంచి ఇప్పటి వరకు 109 కిలోల గంజాయి, 58 గ్రాముల చరాస్, 20 లీటర్ల నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, 190 లీటర్ల అక్రమ దేశీయ మద్యం, 75 లీటర్ల బీరు, 1130 లీటర్ల కల్లు సీజ్ చేసి, కేసులు నమోదు చేసినట్టు వివరించారు. సీజ్ చేసిన సొత్తు విలువ రూ.36.40 లక్షలు ఉంటుందని తెలిపారు. ప్రజలు మద్యం ఒరిజినలా.. కాదా.. గుర్తించేందుకు టీఎస్‌బీసీఎల్‌కు చెందిన వెర్ ఇట్ (where it) యాప్‌ను ఉపయోగించుకోవాలని తెలిపారు. విదేశీ మద్యం, అక్రమ మద్యం, గంజాయి నిల్వలు.. ఇతర అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడైనా కొనసాగితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 18004252523కు కాల్ చేసి సమాచారమివ్వాలని ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మణ్ గౌడ్ ప్రజలను కోరారు.

## అట్టహాసంగా డిజైర్ డిజైనర్ ఎగ్జిబిషన్




సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్న మోడల్స్

మాదాపూర్, నవంబర్ 2: మహిళలు ఎంతగానో మెచ్చే వస్త్రాలు, ఆభరణాలు, గృహోపకరణ ఉత్పత్తులు నగర వాసులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన డిజైర్ డిజైనర్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సోషలైట్ సబితారెడ్డి, నటీమణులు అనసూచ త్రిపాఠి, ప్రియా ఇంటూరు, సిరిలు విచ్చేసి నిర్వాహకురాలు అనితా అగర్వాల్‌తో పాటు మోడల్స్‌తో కలిసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఇందులో ఈ నెల 4వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో దేశంలోని పలు నగరాలకు చెందిన ప్రముఖ డిజైనర్ల చేతుల మీదుగా రూపొందించబడిన ఆభరణాలు, వస్త్రాలు, గృహోపకరణ ఉత్పత్తులను ప్రదర్శించారు. అనంతరం నటీమణులతో మోడల్స్ సెల్ఫీలు దిగుతు సందడి చేశారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client, **Mrs. U.Santoshi** W/o Sri Uppala Srinivas R/o H.No. 6-219/1, Sudarshan Reddy Nagar, Chintal, Hyderabad, this notice is hereby given to the general public that my client is the owner of Plot No.SSL2B admeasuring 200 Sq.Yds in Sy.No.148 Part situated at PE-VIII, Quthbullapur Village and Mandal, Medchal-Malkajgiri District having acquired the same vide Registered Gift Deed bearing No.23408 of 2023 dated 30.08.2023 from Mr Uppal Srinivas Who had inturn purchased the same vide Registered Sale Deed bearing document No.24728 of 2019 dated 23.10.2019 from M/s.Starlite Spintech Ltd rep.by its Authorized Signatory Mr.Ravi Shankar Sharma **and Mr U.Srinivas has lost/misplaced his original link title deed bearing 24728 of 2019 dated 23.10.2019 registered at SRO of Quthbullapur.**

Further it is informed that, any person finding the above mentioned Title deed may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone, any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within 10 days from the date of publication of this notice with relevant documents in support of their claim, As otherwise my client will proceed, treating no claims whatsoever in nature over the said property.

Sd/- **K.RAM RATAN REDDY,** Advocate
Office Address: Plot No.A 4/B, Ground Floor,
Near KFC, Vikrampuri Colony, Secunderabad - 500009
E-Mail:kodiganti.3r@gmail.com
**Phone: 9390399911**

# సంక్షేమం మెచ్చి..బీఆర్ఎస్‌లోకి వలసలు..

- **కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటా..**
- **కుత్బుల్లాపూర్‌లో గులాబీ జెండాను ఎగురవేయాలి**
- **ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

కుత్బుల్లాపూర్,నవంబర్2: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీలతో పాటు కులసంఘాలు, సంక్షేమ కాలనీల ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కడుతున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలతో పాటు ఆయా సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరే ప్రతి ఒక్క కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటానని, కుత్బుల్లాపూర్ గులాబీ జెండాను ఎగురవేసేందుకు కార్యకర్తలంతా సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు.

- కుత్బుల్లాపూర్ డివిజన్‌లో పార్టీ సీనియర్ నేత కేఎం గౌరీశ్ ఆధ్వర్యంలో 300 వందల మంది యువకులు, టీడీపీ సీనియర్ నాయకురాలు సుజాత ఆధ్వర్యంలో 50 మంది మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో దిలీప్, హరి, సాయి, స్వరూప్, శ్రీకాంత్‌గౌడ్, నరేశ్, సంతోష్‌రెడ్డి, రమేశ్, శివ, నరేందర్‌గౌడ్, ముఖేశ్, శ్రీకాంత్, అరవింద్, కిశోర్, వేణు, హరికృష్ణగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, తారా శ్రీకాంత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.
- జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్, రుద్ర అశోక్‌ల ఆధ్వర్యంలో మైసమ్మనగర్ బీ బ్లాక్‌కు చెందిన టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఉల్లింగల జైకృష్ణ బృందం, గోపాల్ బృందం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో శ్రీనివాస్‌రెడ్డి, నరసింహ, ఉదయ్, సురేశ్, మహేందర్, మధుకర్, నర్సారెడ్డి, పాపిరెడ్డి, రాజు, సంపత్, నాగరాజు, సంపత్, స్టాలిన్, ప్రశాంత్, సాయి, సూరి తదితరులు ఉన్నారు.



సుభాష్‌నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన క్షత్రియ సంఘం ప్రతినిధులు

- సుభాష్‌నగర్ డివిజన్ క్షత్రీయ సేవా సమితి అధ్యక్షులు పి.శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో వి.శ్రీనివాసరాజు బృందం వంద మంది ప్రతినిధులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పి.మురళీకృష్ణరాజు, కిశోర్‌అల్లూరి, నాగరాజు, ఎన్.రాజేశ్‌శర్మ, ఎం.సుబ్రహ్మణ్యం, వి.బాలరాజు, కే.వెంకటపతిరాజు, ఐ.రమేశ్‌రాజు, పి.శివరామరాజు, రమేశ్‌రాజా తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి.సురేశ్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీష్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు డా.హుస్సేన్, ఎమ్ఎస్.వాసు, గుబ్బల తదితరులు పాల్గొన్నారు.
- రంగారెడ్డినగర్ పంచశీల కాలనీ అధ్యక్షులు కపా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు వెయ్యిమంది కాలనీ నుండి మహిళలు, యువకులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో పార్టీలో చేరారు.
- రంగారెడ్డినగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నహీంతో పాటు మరో వంద మంది కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షులు శంకరయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం, నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన రంగారెడ్డినగర్ పంచశీల కాలనీ వాసులు



జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మైసమ్మనగర్ బీ-కాలనీ ప్రతినిధులు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, బీఎస్ఎన్ఎల్ మాజీ టెలికాం అడ్వైజరీ బోర్డ్ మెంబర్ పోపురి అనిత ప్రసాద్‌తో పాటు మరో 50 మంది తన అనుచరులతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

## అభివృద్ధిని చూపిద్దాం.. బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం



రంగారెడ్డినగర్ సభలో ఎమ్మెల్యేవివేకానంద్, బీఆర్ఎస్ నేతలు

జగద్గిరిగుట్ట, నవంబర్2: చేసిన అభివృద్ధి చూడండి .. సేవకొనసాగించేలా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వివేకానంద్ కోరారు. జగద్గిరిగుట్ట డివిజన్ షిర్డీహిల్స్‌లో గురువారం కార్పొరేటర్ జగన్‌తో కలసి పాదయాత్రగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరిగి మ్యానిఫెస్టో పత్రాలు అందజేశారు. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రజలు, నేతల సహకారం గొప్పగా ఉందన్నారు. ప్రాంతీయంగా ప్రతి బస్తీలో మౌలికవసతులు కల్పించేందుకు శక్తిమేర కృషిచేశానన్నారు. అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే స్పందించేతీరు బావుందని పలువురు స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోసారి గెలిచాక జగ్గిరిగుట్ట కేంద్రంగా బస్టాండు, సమీపంలో మెడికల్‌కళాశాల నిర్మాణం జరిగేలా ప్రణాళిక ఉందని ఎమ్మెల్యే వివరించారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ ఆధునీకరణతోపాటు సంక్షేమ పథకాలు అమలును ఆయన గుర్తుచేశారు. కృష్ణగౌడ్, సయ్యద్‌రషీద్, జైహింద్, వేణుయాదవ్, రుద్రఅశోక్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజామద్దతుతో మరోసారి గెలుద్దాం.**

ప్రతిఒక్క ఓటరూ విలువైన వారే .. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా వారందరినీ కలుద్దామని ఎమ్మెల్యే వివేకానంద్ పార్టీశ్రేణులకు సూచించారు. రంగారెడ్డినగర్ డివిజన్‌కు చెందిన నేతలు , ప్రజలతో గురువారం ఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రజాఆశీర్వాద సభలో ఆయన అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్, శంకరయ్య, జయరాం, జల్దాలక్ష్మీనాథ్, జ్యోతి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి చేసిన.. బీఆర్ఎస్‌ను గెలిపించండి**

కుత్బుల్లాపూర్,నవంబర్2: తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని చూసి..బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీశ్‌లు పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ప్రజాశీర్వాద సభ మాజీ కార్పొరేటర్, పార్టీ సీనియర్ నేత కేఎం గౌరీశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అన్నీ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



కుత్బుల్లాపూర్ డివిజన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ప్రజాశీర్వాద సభలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీశ్, పక్కన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్..

ప్రతి ఇంటా అభివృద్ధి సంక్షేమాన్నిచూపించి..ప్రజలకు బీఆర్ఎస్‌కు ఓటు వేసేలా క్షేత్రస్థాయిలో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ యూత్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్‌రావు, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, పార్టీ శ్రేణులు కిశోర్‌చారీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రచారం..



జగద్గిరిగుట్ట షిర్డీహిల్స్‌లో గురువారం ప్రచారంలో భాగంగా ఉల్లిపాయల విక్రేతను ఎమ్మెల్యే వివేకానంద్ ఓటువేయాలని కోరారు. తోపుడుబండిపై గులాబీ రంగులో ఉన్న ఉల్లిగడ్డలను ఆయన తూకం వేశారు. వీటిధర పెరగడం ప్రతిపక్షాల ప్రచారంలాగే తాత్కాలికమేనని అక్కడ ఉన్న బీఆర్ఎస్ నేతలు అనడంతో నవ్వులు విరిశాయి.

**- జగద్గిరిగుట్ట, నవంబర్ 2**

## బీఆర్ఎస్‌కే ముస్లిం మైనార్టీల మద్దతు

దుండిగల్,నవంబర్2: ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకే రాష్ట్రంలోని ముస్లింలందరు మద్దతు పలుకుతారని కుత్బుల్లాపూర్ పట్టణ సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మక్సూద్‌అలీ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. గతంలో ఏప్రభుత్వం కూడా ముస్లింల అభివృద్ధి విషయంలో సీఎం కేసీఆర్‌లా ఆలోచించలేదన్నారు. షాదీముబారక్ పథకం పేదముస్లింలకు ఎంతగానో తోడ్పాటును అందిస్తున్నదన్నారు. మైనార్టీ బంధుతో వేలాదిమందికి ఆర్థిక చేయూతనిచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. అదేవిధంగా ప్రభుత్వంలోనూ మైనార్టీ నాయకులు మహమూద్ అలీకి ఒకసారి ఉపముఖ్యమంత్రి పదవి, మరోసారి హోంమంత్రి బాధ్యతలను అప్పగించి ముస్లింల ఆత్మగౌరవం పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు.